


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 18 అక్టోబర్ 2025 పేజీలు 06


ఆదివాసి సంప్రదాయాలు

## మన గర్వకారణాలు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**





జిల్లా కలెక్టర్ రాజర్షి షా నార్నూర్ మండలంలోని గుండాల గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు మన గర్వకారణాలని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల విద్యపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచిస్తూ, పిల్లలు చదువుతో పాటు మన భాషను కూడా నేర్చుకోవాలన్నారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, అనారోగ్య సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని, ఉచితంగా మంచి వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు.ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం గ్రామస్తులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

## వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

2లో



జిల్లాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు

## ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**



2025-26 ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావుతో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణాధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శులు, ఐ కె పి ఏ పి ఎం లు, సి సి లు, వి ఓ ఏ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ( మిగితా...2లో )

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## సమర్థవంతంగా నిర్వహించాలి

◆ జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు ◆ 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ◆ 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ◆ సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరు వేరుగా కొనుగోలు చేసి నిల్వచేయాలి ◆ కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి ◆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, డి. సి. ఎం. ఎస్. -ఆదిలాబాద్ మేనేజర్ ప్రమోద్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మిగితా. 2లో

భవిత కేంద్రాన్ని పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్ :**

నార్నూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, శిక్షణా కార్యక్రమాల అమలు విధానం, హాజరు స్థితి తదితర అంశాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు.భవిత కేంద్రం ద్వారా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యా సౌకర్యాలు, డిజిటల్ లెర్నింగ్ వనరులు, స్పెషల్ కోచింగ్ అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతిని క్రమం తప్పకుండా పరిశీలించి, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు బోధన అందించడంతోపాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సామాజిక అవగాహన అంశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. భవిత కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మెరుగైన భవిష్యత్తు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు

## చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల వారిగా కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం తరలింపునకు సరిపడినన్ని లారీలను సమకూర్చుకోవాలని వివరించారు.

మిగితా 2లో

మధుకర్ హంతకులను కాంగ్రెస్ నుండి బహిష్కరించాలి

- హంతకులకు ఎమ్మెల్యే వినోద్ రక్షణ

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**



భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైనా మాజీ జడ్పీటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున బెల్లంపల్లిలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధుకర్ కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ హంతకులకు తన ఫామ్ హౌస్ లో దాచి పెట్టి రక్షణ కల్పిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అయి ఉండి బాధితులను పరామర్శించకపోవడం శోచనీయం అన్నారు. ఆయన చనిపోయి ఎనిమిది రోజులైనా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్ల వల్ల కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆత్మహత్యకు కారకులైన ఎస్ఐ కోటేశ్వర్ ను కాపాడడానికి పోలీసులు కంప్లైంట్ కూడా తీసుకోలేదన్నారు. పోలీసులు వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని, లేకుంటే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకులు గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రవణ్ కుమార్, ఎస్సీ మోరచ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి నవీన్ కుమార్, ఎస్సీ మోరచ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింగ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**- జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు - 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా - 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం - సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలి- కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025 -26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని



తెలిపారు. జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతం యంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్ని సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. సరిహద్దుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని, నకిలీ ట్రక్ షీట్లు జారీ చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యం నిల్వ చేసే గన్ని సంచులను ఎర్ర దారంతో కుట్టి "ఎస్" అక్షరాన్ని సంచిపై రాయాలని, దొడ్డు రకం దాన్యం సంచులను ఆకుపచ్చదారం తో కుట్టాలని తెలిపారు. జిల్లాలో 301 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు, నీడ తదితర విషయాలకు సంబంధించి పి.సి.ఎస్.ఎ.పి. యాప్, గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్, పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓ.పి.ఎం.ఎస్. యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డి సి ఎం ఎస్, ఐ కె పి ల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులతో హార్వెస్టర్ వాహనాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయబడిన రైతుల పంట సాగు డాటా ప్రకారం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, హార్వెస్టర్ వినియోగం సమయంలో ఆర్ పి ఎం 18-20 ఉండేలా పర్యవేక్షించాలని, ఇలా నిర్దేశిత వేగంతో వినియోగించినట్లయితే తాలు పోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని తెలిపారు. హార్వెస్టర్ వాహన వినియోగ సమయంలో నిబంధనలను పాటించాలని, కోతకు వచ్చిన తర్వాత మాత్రమే పంట కోయాలని, బ్లోయర్ యాక్టివ్ మోడ్ లో ఉండాలని తెలిపారు.అనంతరం వానాకాలం కొనుగోలుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, డి.పి.ఎం.లు సారయ్య, స్వర్ణలత, ఎ.పి.డి. అంజయ్య, జిల్లా సమాఖ్య ప్రతినిధులతో కలిసి ఎ. పి. ఎం.లు, సి. సి.లు, వి. ఓ.లు, వి. ఓ. ఎ. లతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించాలని, మద్దతు ధరతో సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 147 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను ఉపయోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంధ్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మొదటి పేజీ తరువాయి...




సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, ముగించాలని చెప్పారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు వరి సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,వరి పంట కోతకు స్పందించిన వివరాలపై అధికారులతో చర్చించారు.త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. ఎక్కడా కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు.గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాల్లో మళ్ళీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు.ఎక్కడా కూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు.తూకపు యంత్రాలు,తేమ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని అన్నారు. టార్పలిన్‌లు,గన్ని సంచులు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు సరిపడినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లారీలు,కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్,పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డిఆర్డివో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జైపూర్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏ. ఈ. కాంసాని లతో



కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు.నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ**

# పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానాకాలం) సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో సుమారుగా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, దాదాపు 30 వేల టన్నుల ధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 24వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలు మద్దతు దడగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తు ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, గన్ని సంచులను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, డ్రయ్యర్లు, తేమశాతం యంత్రాలు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ట్యాబ్ లను అందుబాటులో ఉంచి రైతుల వద్ద నుండి క్రమ పద్ధతిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని, తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకునే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 18 అక్టోబర్ 2025

## డి.సి.సి అధ్యక్ష పదవి రేసులో షబ్బీర్ హుస్సేన్

**కాగజ్ నగర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్ గతంలో మూడుసార్లు మున్సిపల్



కౌన్సిలర్ గా అతను, అతని భార్య ఎన్నికైనారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో షబ్బీర్ హుస్సేన్ కూడా ఉన్నారు. అతను గతంలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు, అందుకే అతను, తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఏఐసీసీ ఇన్చార్జి, పార్టీ పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్ ని కలిసి తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ తనకు డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. దానికి అతను సానుకూలంగా స్పందిస్తూ మీరు పార్టీకి చేసిన సేవలను, పార్టీలో మీరు ఎన్నో పదవులలో కొనసాగి పార్టీకి అందించిన సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుక వెళ్తానని మీకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దానికి షబ్బీర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

## డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణా కార్యక్రమం

**లక్షెట్టిపేట, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు కోర్స్ డైరెక్టర్ వామనుమూర్తి ఆధ్వర్యంలో లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు ఒకరోజు డిజిటల్



లెర్నింగ్ అంశంపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ నుండి కోఆర్డినేటర్లు భగత్ కుమార్, సత్యనారాయణ మూర్తి, విజయలక్ష్మి, మండల విద్యాధికారి శైలజ, డిజిటల్ లెర్నింగ్ సైబర్ సెక్యూరిటీ తదితర అంశాల గురించి ఉపాధ్యాయులు నేర్చుకోవడంతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి జీవితంలో డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి కి ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ వ్యవహరించిన షారిక్, రాజన్న, ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ అంశాల గురించి క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా విద్యార్థులు పుస్తక బోధనతో పాటు డిజిటల్ లెర్నింగ్ నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలన్నారు. వర్తమాన సమాజంలో డిజిటల్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత, వినియోగం, సైబర్ మోసాల పట్ల అప్రమత్తతో ఉండడం వంటి అంశాలను రిసోర్స్ పర్సన్స్ ఉదహరించారు. ఈ కార్యక్రమం లో కో ఆర్డినేటర్ భరత్ కుమార్, మండల ఎం.ఆర్.సి సిబ్బంది, సి.ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బందును విజయవంతం చేయండి

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల18వ తేదీ రోజు జరిగే రాష్ట్ర బంద్ కు అందరూ మద్దతు ఇచ్చి, విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి సునారికారి రాజేష్ పిలుపునిచ్చినారు. స్వచ్ఛందంగా అందరూ బంధు పాటించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు దుర్గం లింగన్న ఉన్నారు.

## మైనర్లకు బైక్ ఇస్తే యజమానులపై కేసు

**సోన్, అక్టోబర్ 17 సూర్యా మేజర్ న్యూస్:**

మైనర్లకు బైక్ ఇస్తే యజమానులపై కేసు నమోదు చేస్తామని ఏఎస్ఐ సాజిద్ అన్నారు. శుక్రవారం మండలంలోని న్యూ వెల్మల్ గ్రామస్తులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ బైక్ చోదకులు హెల్మెట్, లైసెన్స్ , ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని పేర్కొన్నారు. వాహనాలకు సరైన పత్రాలు లేకపోతే పెనాల్టీ వేస్తామని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, అలాం, బ్లూ కోర్ట్ సిబ్బంది భాస్కర్, రవి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# శాంతి స్టేడియంలో శ్రమదానంతో గుంతల పూడ్చివేత

### - పట్టించుకోవలని సంబంధిత

## సింగరేణి అధికారులకు వినతి

**శ్రీరాంపూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలోని ఆర్కే 6, కృష్ణకాలనీ లోని శాంతి స్టేడియంలో మార్నింగ్ సమయంలో వాకింగ్, జాకింగ్, రన్నింగ్ చేసేటప్పుడు స్టేడియం లోని అనేకచోట్ల ఉన్న గుంతలను శుక్రవారం శ్రమదానంతో తొలగించుకున్నారు. ఈ ఏరియాలో వెయ్యికి పైగా సింగరేణి కోటర్స్ ఉండడం



వలన రోజుకు సుమారు 500 లపైన మంది శాంతి స్టేడియంలోకి వచ్చి నిత్యము ఆరోగ్యంగా ఉండడం కోసం వాకింగ్, జాగింగ్, రన్నింగ్, శారీరక వ్యాయామంతో పాటు యోగ చేస్తూ ఉంటారు. సింగరేణికి సంబంధించిన శాంతి స్టేడియంలో కార్మికులు, కార్మిక కుటుంబాలు, వారి పిల్లలు నిత్యము ఆట లాడుకోవడం కోసం కనీస అవసరాలకు సరిపడా ఆట వస్తువులు లేకపోవడంతో సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, కార్మికుల పిల్లలు అసంతృప్తికి లోన్ అవుతున్నారు. స్టేడియంలో సింగరేణి కార్మికుల పిల్లలకు పోటీ పరీక్షల కోసం శారీరకదారుఢ్యం పెంచే లాంగ్ జంప్, హై జంప్ కోర్టు లాంటివి ఏర్పాటు చేయాలని, రిటైర్ కార్మికుల కోసం వాక్ ట్రాకర్స్, చిన్నపిల్లల కోసం స్పోర్ట్స్ ఈవెంట్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలో మూడు స్టేడియంలు



ఉన్నాయి. రెండు స్టేడియం లకు ఇచ్చిన ప్రాధాన్యత శాంతి స్టేడియం కు ఇవ్వకపోవడం ఏంటని వాపోతున్నారు. సింగరేణి ఏరియాలో ఉండి సింగరేణి అభివృద్ధి కోసం 35, 40 సంవత్సరాల పాటు సింగరేణి అభివృద్ధికి దోహదపడ్డాము, రిటైర్మెంట్ తర్వాత ఆరోగ్య రీత్యా వాకింగ్ అవసరమని శాంతి స్టేడియంలోకి వస్తే గుంతలలో నడవడం అసౌకర్యంగా, ఎంతో ఇబ్బందికరంగా ఉంటుందని పలుమార్లు సింగరేణి అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో యువత సాయంతో ఈరోజు గుంతలు తాత్కాలికంగా పూర్చి వేసినట్లు రిటైర్డ్ కార్మికులు చెప్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, ఉన్నత అధికారులు పట్టించుకోని శాంతి స్టేడియంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తారని, మా యొక్క ఇబ్బందులను సింగరేణి అధికారులు గుర్తించి మా మనోభావాలను అర్థం చేసుకోని అన్ని హంగులతో శాశ్వతంగా పునర్నిర్మాణం చేస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సీనియర్ స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ ఉయ్యాల శంకర్, మంచిర్యాల జిల్లా సీనియర్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ బియ్యాని శ్రీనివాస్, తిరుపతి, వాసు, శ్రీరామ్, రాహుల్, భద్రయ్య, శ్రీనివాసు, రామన్న, రవి, సీడ్స్ సమ్మయ్య, వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### భీమన్న గుట్ట ప్రాంతం కొరకై ముదిరాజ్ ల పోరాటం

## అన్యాక్రాంతం కాకుండా చూడాలని వినతి సమర్పణ

**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

భీమన్న గుట్ట ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఆ ప్రాంతం ముదిరాజ్ లకు కేటాయించిన స్థలం, ఆ స్థలాన్ని వారికే అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ ముదిరాజ్ కులస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసారు. ఎన్నో సంవత్సరాలుగా పండ్ల చెట్ల పెంపకం ద్వారా ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తున్న భీమన్న గుట్ట ప్రాంతం నేడు ఆక్రమణలకు గురవుతుందని ముదిరాజ్ కుల నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ముదిరాజ్ కులస్తులు ఈ సందర్భంగా స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





### వరదలకు కోతకు గురైన రోడ్లకు

## మరమ్మత్తులు తీరనున్న ఇక్కట్లు

**సారంగాపూర్,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కంకట గ్రామం నుండి వైకుంఠాపూర్ వైపుకు వెళ్లే రోడ్డు భారీ వర్షాల కారణంగా కోతకు గురవడంతో నెలరోజులుగా ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు.భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో స్పందించిన అధికారులు నాయకులు విపత్తు నిర్వహణ నిధులను మంజూరు చేయడంతో శుక్రవారం రోజు మొరంతో కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులను నిర్వహించారు.దాదాపు 250 మీటర్ల మేర భారీగా కోతకు గురవడంతో మొరంతో మరమ్మతులను చేస్తున్నారు.గత కొద్ది రోజులుగా రోడ్డు కోత గురవడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నామని,రోడ్డు కు మరమ్మతులు నిర్వహించడంతో స్థానిక గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం వరదలతో రోడ్డు కోతకు గురవుతుందని,అధికారులు నాయకులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



## నేటి బందుకు ట్రస్మా సంపూర్ణ మద్దతు

**నస్పూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పునకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ప్రకటించిన బందుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టుగా, ట్రస్మా ప్రకటించింది. రాష్ట్ర ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా




ట్రస్మా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టుగా శుక్రవారం రోజున నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు తెలియజేశారు. నేడు తలపెట్టిన బంధు పిలుపులో భాగంగా శనివారం, జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా స్వచ్ఛందంగా సెలవులు ప్రకటిస్తున్నట్లు ట్రస్మ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా,ఉద్యోగం, రాజకీయంగా అన్ని రంగాలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఉపేందర్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, నస్పూర్ మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ, పూట్ల సత్యనారాయణ, నాయకులు జుల్ఫికర్, తిరుపతి, మానస, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా కుటుంబానికి ధీమా

**నెన్నెల అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గంగారం ఆవడం గ్రామాలలో శుక్రవారం బ్రాంచి పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ తపాలా శాఖ ప్రమాద భీమా పాలసీల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దీంతో రెండు గ్రామాల నుంచి 80మంది పైగా ప్రమాద భీమా పాలసీలను నమోదు చేసుకున్నారన్నారు. 745 ప్రమాద భీమా పాలసికి 15లక్షలు,545రూ.ప్రమాద పాలసికి 10 లక్షలు రూ. అకాల మరణం సంభవిస్తే బాధిత కుటంబానికి అందజేస్తారని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ కార్యక్రమం పర్యవేక్షణ

**ఆదిలాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అస్పిరేషనల్ బ్లాక్ పరిధిలో అమలవుతున్న ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్ అమలు తీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారు నేర్చుకుంటున్న ఇంగ్లీష్ పాఠాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్టోరీస్, పోయెమ్స్, టూ లెటర్ వర్డ్స్, త్రీ లెటర్ వర్డ్స్, ఫోర్ లెటర్ వర్డ్స్ వంటి పదాలు చదవడం, రాయడం ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వలన తాము ఇంగ్లీష్ నేర్చుకోవడంలో మంచి అభివృద్ధి సాధిస్తున్నామని విద్యార్థులు తెలిపారు. ఇంగ్లీష్ భాష ఇప్పుడు ప్రతి విద్యార్థికి అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో చదవడం, రాయడం అలవాటు చేసుకోవాలి.




ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక అవకాశాలు లభిస్తాయి అని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంచేందుకు రూపొందించిన ప్రత్యేక పుస్తకంలోని వర్క్ షీట్స్‌ను ప్రతిరోజు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గుణాత్మక విద్య కోఆర్డినేటర్ అజయ్ ఈ కార్యక్రమం అమలు విధానాన్ని, ఇప్పటి వరకు సాధించిన ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనిత, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## టెలిమెడిసిన్ కార్యక్రమం పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్ :**

నార్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్వశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



అమలులో ఉన్న టెలిమెడిసిన్ కార్యక్రమం పనితీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పరిశీలించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో టెలిమెడిసిన్ సదుపాయం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్ద నగరాలకు వెళ్లకుండానే రోగులు స్థానిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే నిపుణుల వైద్య సలహా, చికిత్స పొందే అవకాశం కలుగుతోందని తెలిపారు.అనంతరం నార్నూర్ మండల పరిధిలోని 25 మంది టిబి రోగులకు వచ్చే ఆరు నెలలపాటు ఆహార బాస్కెట్లు అందజేయడానికి శ్వశోధన్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు కలెక్టర్ రాజర్షి షా ట్రస్ట్ ప్రతినిధులను అభినందించి నిక్షయ మిత్ర సర్టిఫికేట్లు అందజేశారు.అదేవిధంగా, టిబి రోగులకు ఆహార బాస్కెట్లు అందజేసిన జాధవ్ సుదర్శన్ కు కలెక్టర్ నిక్షయ మిత్ర సర్టిఫికేట్ అందజేశారు. టిబి నిర్మూలనలో సామాజిక సంస్థలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, స్థానిక వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకుల నియామకం

**వాంకిడి అక్టోబర్ 17 ,సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్(బెండర) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గణితశాస్త్ర విభాగంలో ఒక అతిథి ఆధ్యాపకుని నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కనకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుదారులు ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కనీసం 50 శాతం, ఇతర వర్గాలకు 55 శాతం మార్కులు గ్రాడ్యుయేషన్‌లో పొందిన వారు అర్హులని తెలిపారు.అలాగే Ph.D.,NET,SET అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు.అభ్యర్థులు అక్టోబర్ 21, 2025 (గురువారం) సాయంత్రం 4 గంటల లోపు స్వయంగా కళాశాలకు హాజరై దరఖాస్తులు సమర్పించుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## బీసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగీవ్రంగా ఎన్నికైన చేరాల వంశీ

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**




ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా వివిధ విద్యార్థి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లాకు చెందిన చేరాల వంశీ నీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ మాట్లాడుతూ బీసీ స్టూడెంట్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషకరమని, బీసీ విద్యార్థి సంఘాల నాయకులను ఏకతాటిపై నడిపించి విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తానని విద్య, ఉద్యోగ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేంత వరకూ ఉద్యమం చేస్తానని, బడుగుబలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడుతాననీ అన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ రాము స్టఫర్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ రావు ,ఛైర్మెన్ సైదులు, వివిధ విద్యార్థి సంఘాల అధ్యక్షులకు, కార్యదర్శులకు కమిటీ సభ్యులకు విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## పలు రెస్టారెంట్లపై మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పట్టణంలోని అతిథి రెస్టారెంట్, శ్రావణ్ గ్రాండ్ రెస్టారెంట్ మరియు రాయల్ బార్ అండ్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కల్తీ ఆహార పదార్థాలను గుర్తించారు. దీని నేపథ్యంలో, కల్తీ ఆహారం విక్రయించిన బార్ మరియు హోటల్ యజమానులపై జరిమానలు విధించడం జరిగింది. అతిథి రెస్టారెంట్ రూ.లు 4వేలు, శ్రావణ్ గ్రాండ్ రెస్టారెంట్ రూ.లు 3వేలు, రాయల్ బార్ అండ్ రెస్టారెంట్ రూ.లు 3వేల జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్రతి హోటల్ మరియు బార్ యజమానులు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని,మళ్లీ ఇలాంటి కల్తీ ఆహారం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మీ వ్యాపార ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి మీ యొక్క షాపులను సీజ్ చేస్తాము అని హెచ్చరించారు.



## జన్నారంలో జర్నలిస్ట్‌ల రాస్తారోకో

**జన్నారం, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి 'ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై రాస్తా రోకో




నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వంకు మధ్య వారదిగా ఎంతో క్రియాశీల పాత్ర పోషిస్తున్న జర్నలిస్ట్ లను కక్ష్య పూరితంగా వ్యవరించడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాజుల లింగన్న గౌడ్, స్థానిక జర్నలిస్ట్ లు కందుల రమేష్, అమరగొండ సతీష్, కాంతయ్య, కొత్త వేణు గోపాల్ గుప్తా, మేడ మురళి, ముస్తఫా, గోనె సత్యం, శివరామకృష్ణ, జీవీపీ రాజు,నిమిషకవి రాజు,అజ్మత్, ఐలవేణి నర్సయ్య,మల్లేష్, కస్తూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు గంగన్న యాదవ్, మహేంద్ర సంఘం నాయకులు కోడి జుట్టు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బాంబు క్రాఫ్ట్ యూనిట్‌లో మహిళలకు కలెక్టర్ ప్రోత్సాహం

**ఆదిలాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**



జిల్లా కలెక్టర్ రాజార్షి షా శుక్రవారం నార్నూరు మండలంలోని బాంబు క్రాఫ్ట్ యూనిట్‌ను సందర్శించారు. యూనిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ మిషనరీల పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్కడ తయారవుతున్న బాంబు ఉత్పత్తుల నమూనాలను చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యూనిట్‌లో 20 మంది మహిళలకు 10 రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.మరింత నాణ్యతతో ఉత్పత్తులు తయారు చేసి, అదిలాబాద్, హైదరాబాద్ ఇతర పట్టణాల్లో మార్కెట్‌ను విస్తరించాలని సూచించారు. స్వయం ఉపాధి సాధించి, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు.అనంతరం మహిళా సభ్యులు కలసి జిల్లా కలెక్టర్ రాజార్షి షా DRDO రవీందర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీఓ గంగ్ సింగ్, పీఆర్ ఏఈ లింగన్న, ఏపీఎం రాజారం తో పాటు సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



## న్యాయమూర్తిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**కడెం, అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్ :**

అక్టోబర్ 7వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడి అమానుషమని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కో ఇన్చార్జ్



రేణిగుంట్ల సాగర్ మాదిగ కడెం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు.దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కడెం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, అనంతరం తహాశీల్దార్ ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో వికాస తరంగిని సభ్యులు కొల్లూరు శ్రీనివాస్,మమత,చందు,నగేష్,రామాలయ కమిటీ శేఖర్, చంద్రయ్య ఉన్నారు.

## ఇండ్లు లేని పేదలకే ఇందిరమ్మ ఇండ్లు

### - బెల్లంపల్లి టేకుల బస్తిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

ఇండ్లు లేని నిరుపేదలకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ 15 వ వార్డు టేకులబస్తీ ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్ కన్నూరి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం రోజున వార్డులో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేదలను గుర్తిచి 19 మందికి ఇందిరమ్మ ఇళ్ళు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మిగతా అర్హులకు రెండో విడతలో ఇళు ళ్ళ మంజూరావుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ ప్రసన్న, వార్డు ఆఫీసర్ అశోక్, ఇందిరమ్మ లబ్ది దారులు గుండేటి కృప, ఎండీ సల్మా బేగం, కాంగ్రెస్ నాయకులు సోగల రవి, కాసిపాక రాజరత్నం, మోదుంపల్లి కిరణ్, ఆరపెల్లి వేణు, కన్నూరి రాజలింగు, చింతల లోకేశ్వర్, కుష్నపల్లి రావణ్, బొల్లి వంశీకృష్ణ తదితతులు పాల్గొన్నారు.



# పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కెరమెరి, జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్, తిర్యాణి జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల సముదాయం పరిధిలోని పాఠశాలలలో విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.



ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల గైర్హాజరుపై ఉపాధ్యాయులతో సమీక్షించాలని, కొన్ని పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా నమోదవుతున్నందున ఆయా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందిస్తూ వార్షిక పరీక్షలకు ఇప్పటినుండి సన్నద్ధం చేయాలని తెలిపారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని విద్యార్థులకు అందించాలని తెలిపారు. విద్యారంగంలో జిల్లాను ముందంజలో ఉంచేందుకు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త అబిద్ అలీ, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత




అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ అనుమతులు లభించిన ఇండ్ల పనులు



ఆలస్యం కాకుండా దశలవారీగా పూర్తి చేయాలని సూచించారు. మార్క్ అవుట్, బేస్మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను వెంటనే వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇప్పటికే పూర్తి అయిన, కొనసాగుతున్న ఇండ్ల పనుల పురోగతిని సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులు వేగవంతం చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనచో మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులు సమయానికి విధులకు హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈజీఎస్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన చోట వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో హౌసింగ్, విద్యా, పంచాయతీ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షా

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ మండలం గుండాల గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి నిర్మాణ దశను



ప్రత్యక్షంగా పరిశీలించి, కూలీలు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న గృహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి లబ్ధిదారుడు స్వంత గృహం కలగటం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలనీ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, బేస్మెంట్ నిర్మాణం, పైకప్పు పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇంకా పూర్తికాని ఇళ్లు తక్షణమే పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ సందర్శనలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం, లైబ్రరీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం, లైబ్రరీ పనులను జిల్లా



కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం భవనం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భవన నిర్మాణంలో స్థానిక శిల్ప కళా వైభవాన్ని ప్రతిఫలించేలా డిజైన్ చేయాలని, పర్యాటకులను ఆకర్షించేలా మ్యూజియం నిర్మాణం ఉండాలని తెలిపారు. లైబ్రరీలో గిరిజన చరిత్ర, సాహిత్యం, భాషలపై ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీ ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడే వనరులను సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతిరోజు పనుల ప్రగతిని పర్యవేక్షించాలని, పనుల నాణ్యత పై పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (**DRDO**) రవీందర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ మండలంలోని గుండాల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.విద్యార్థుల తరగతులను పరిశీలించిన కలెక్టర్, వారితో మాట్లాడి పాఠశాల బోధనా స్థాయి, అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో పాఠ్యపుస్తకాల వినియోగం, బోధన పద్ధతి, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం పాఠశాల స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్, మిడ్ డే మీల్ రికార్డులు, శానిటేషన్ స్థితిని పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తించిన కలెక్టర్, సంబంధిత ప్రధానోపాధ్యాయుడికి మెమో ఇవ్వాలని మండల విద్యా అధికారిని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన బోధన, శుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యతన్నారు. రికార్డులు ఖచ్చితంగా నిర్వహించాలని, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాలు, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి చేయూతగా నిలిచిన మిత్రబృందం

**మంచిర్యాల టౌన్,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాలలోని ముల్కల గ్రామంలో ఈ నెల 9న రోడ్డు ప్రమాదంలో మరణించిన మంతెన శ్రీనివాస్కు వారి బాల్యమిత్రులు 1991-1992 బాయ్స్ హై స్కూల్ మిత్రులందరు శ్రీనివాస్కు ప్రగాఢ సంతాపం తెలియజేశారు .మిత్రులందరికీ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలు మిత్రులందరికీ శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం అందజేశారు. కష్ట కాలంలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని వారి వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసి కష్టాల్లో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని మిత్రులందరు తెలియజేశారు .ఇకముందు కూడా శ్రీనివాస కుటుంబానికి ఎలాంటి అవసరం ఉన్న వారి ద్వారా చేయదగినంత సహాయ సహకారాలు అందిస్తామని మిత్రులందరూ ఈ సందర్భంగా తెలియజేసినారు.



## ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్ పై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం

**ఆదిలాబాద్,అక్టోబర్17,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్ పై ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఇంగ్లీష్ బేసిక్ లెర్నింగ్ సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల ఉచ్చారణ, రీడింగ్, రైటింగ్ స్కిల్స్ను మెరుగుపరచడంలో కొత్త



బోధనా పద్ధతులను అనుసరించాలన్నారు. విద్యార్థులలో ఇంగ్లీష్పై భయాన్ని తొలగించి, సులభమైన బోధన విధానాలతో వారిని ప్రోత్సహించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు

**కాగజ్ నగర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, కాగజ్నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాబృంద సభ్యులు




సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, బాల్యవివాహాల ముప్పులు, రోడ్డు ప్రమాదాలు నివారణ, చట్టం-శాంతి భద్రత, మహిళల భద్రత, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, హెల్ప్లైన్ నంబర్లు (1930, 100, 1098) వినియోగం వంటి ముఖ్యాంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ శ్రీకాంత్ ను విద్యార్థులు పలు ప్రశ్నలు అడగగా, వాటికి సమగ్రమైన సమాధానాలు ఆయన ఇచ్చారు. అలాగే, యువతలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవా భావన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ కళాబృందం ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువతలో సమాజహితం, చట్టం, శాంతిభద్రతల, జాగ్రత్తలు వంటి విషయాల్లో మరింత అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే ఎస్. ఐ పిల్లల తో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్. ఐ శ్రీకాంత్ కలాబృందం సభ్యులు, రోహిత్, రాంచందర్, శ్రీనివాస్,చంద్రశేఖర్,రజిత, సంఘవి , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కారుణ్య నియమకాలు

## ఎత్తివేసే కుట్రలో సింగరేణి

### - వెంటనే మెడికల్ బోర్డు ను నిర్వహించలి

### - మేకల పోచమల్లు రాష్ట్ర కార్యదర్శి

**శ్రీరాంపూర్, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి ఎన్నికల్లో వాగ్దానాలు చేసి గుర్తింపు ప్రతినిత్యం సంఘలుగా ఏఐటియుసి, ఐఎన్టియుసి లు గెలిసి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండ వారి సొంత ప్రయోజనాల కోసమే పనిచేస్తు ఇచ్చిన వాగ్దానాలు వాగ్దానాలుగానే మిగిలిపోయినాయి పూర్తిస్థాయిలో మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని, ఇంటర్వ్యూలు, మెడికల్ పూర్తయిన డిపెండెంట్ లు



400 మందికి వీటీసీలకు పంపడం లేదని పేర్కొన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కొందరు కార్మికుల పిల్లలకు నేమ్ రిమూవల్ చేసినా కానీ ఇంటర్వ్యూలు నిర్వహించడం లేదని పేర్కొన్నారు. తక్షణమే మెడికల్ బోర్డు నెల నెల నిర్వహించాలని, మెడికల్ అన్ ఫిట్ అయ్యి ఉద్యోగాల కోసం వెయిట్ చేస్తున్న డిపెండెంట్ లకు ఒకేసారి ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని, విజిలెన్స్ పేరుమీద ఆగిన డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని. వారసత్వ ఉద్యోగాలు కొనసాగించాలని. సింగరేణిలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఎత్తివేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని సింగరేణి సంస్థను సింగరేణికే వేలం పాట లేకుండా ఇవ్వాలని. కార్మికులకు సొంత ఇంటి కల అమలు చేయాలని. మారుపేరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని. ఇన్కమ్ టాక్స్ రద్దుచేయాలని. ఓసిపి లను నిలిపివేసి భూగర్భ గనులను నిర్మించాలని గైహాజర్ పేరుతో డిస్మిస్ చేసే విధానాన్ని నిలిపివేయాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఇప్పటికైనా గెలిచిన కార్మిక సంఘాలు ఇచ్చిన హామీలను అపరిస్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను అమలు చేయాలని మేకల పోచమల్లు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న విద్యుత్ ఆధునికరణ పనులు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో విద్యుత్ ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి. పాత లైన్లు తొలగించి కొత్త లైన్లు వేస్తున్నారు. ఈ పనులను ఏఈ రాంసింగ్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కొన్నిసార్లు తానే స్వయంగా ఇలా చేయాలని చూపిస్తున్నారు. విద్యుత్ ఆధునికరణ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఏఈ రాం సింగ్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు విద్యుత్ సిబ్బంది ఉన్నారు.



### కోతులతో నరకం చూస్తున్నాం...

## జాతీయ మానవ హక్కుల కమిటీ

### - జిల్లా అధ్యక్షులు ఎం.ఎ వకీల్

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 17 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ లో కోతులతో నరకం చూస్తున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు ఎం. ఎ. వకీల్ అన్నారు. కోతులు ఖానాపూర్



పురపాలక సంఘంలోని 12 వార్డులలో సంచరిస్తున్నాయని, ఇంటిలో చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకు వెళ్తున్నాయని, ప్రజలను గాయపరుస్తున్నాయని, ఇప్పటికే కోతుల దాడిలో జిల్లా వ్యాప్తంగా ఎందరో చనిపోయినారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త కార్యచరణ చేపట్టి, కోతుల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖానాపూర్ లో కోతుల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, మున్సిపాలిటీ అధికారులు తక్షణమే కోతులను పట్టి వాటికి సంతానం కాకుండా ఆపరేషన్ చేయించాలని అన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

**సోన్, అక్టోబర్ 17 సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన గోవిజ్ఞాన ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు సో న్ జడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలకు చెందిన జోష్ణవి 9వ తరగతి, శివరాత్రి గీతిక 6వ తరగతి చెందిన ఇద్దరు




బాలికలు ఎంపికైనట్లు హెచ్ఎం ఆరాధన శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన హైదరాబాదులో జరిగే పోటీల్లో వీరు పాల్గొననున్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారికి రూ.1లక్ష రూపాయలు, రెండవ స్థానంలో ఉన్నవారికిరూ .50 వేలు, మూడవ స్థానంలో నిలిచిన వారికి రూ .25 వేల నగదు పారితోషకంతో పాటు, ప్రశంస పత్రాలను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందించనున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఇద్దరు బాలికలను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన

**భైంసా టౌన్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 టెక్నీషియన్



లక్ష్మణ్ మాట్లాడుతూ.. గుండెపోటు వచ్చిన వ్యక్తిని సీపీఆర్ ద్వారా బతికించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివరంజని, అధ్యాపకులు హరిప్రసాద్, రజనీ కాంత్, సంతోష్ కుమార్, గంగయ్య, రామచంద్రం, లావణ్య, రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమ విషయంలో జాప్యం వద్దు

### - ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగరాదని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ సూచించారు. శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన పర్సనల్ డిపార్ట్మెంట్, సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, హెల్త్ కార్డుల వివరాలు, ఉద్యోగుల గైర్హాజరు తదితర అంశాలను, అన్ని గనుల డిపార్టుమెంట్ల సంక్షేమ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీరో పెండెన్సీ దిశగా అందరూ కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎస్.ఇ ఐ.ఈ.డి కిరణ్ కుమార్, మందమర్రి ఏరియా అన్ని గనుల డిపార్ట్మెంట్ల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలు ఐక్యతతో శాంతి మార్గంలో నడవాలి

### కల్వరీ చర్చ్ పాస్టర్ ప్రవీణ్

### ముగిసిన ఉపవాస దీక్షల ముగింపు సభ

### వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి భారీగా తరలి వచ్చిన క్రైస్తవులు

**మందమర్రి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు ఐక్యతతో శాంతి మార్గంలో నడవాలలని, ప్రపంచ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు ప్రముఖ కల్వరీ పాస్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రహదారి మధ్యలోని కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ చేపట్టిన 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపు సభ గురువారం రాత్రి



అట్టహాసంగా ముగిసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీగా క్రైస్తవులు తరలి వచ్చారు. ఉపవాస దీక్ష ముగించి పాస్టర్ ప్రవీణ్ ప్రసంగించారు. ప్రసంగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ లక్షలాదిగా వచ్చిన క్రైస్తవులను ఆశీర్వదించారు. దేశ శాంతి కోసమే ఉపవాస దీక్షలు చేపడుతున్నట్లు కల్వరీ మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిస్టర్ షారోన్ మాట్లాడుతూ దేవుడు చూపిన మార్గం సేవా, మంచి మాత్రమేనని, ఎటువంటి ద్వేశాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని సిస్టర్ షారోన్ పేర్కొన్నారు. మంచి మార్గాలే మనగడకు పునాదన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండటమే బలమని, దేవుడు చూపిన మార్గం సేవా, మంచి మాత్రమేనని, దీని కోసమే అందరూ ఐక్యంగా ఉంటూ పరులకు సేవ చేయాలన్నారు. ముగింపు సభకు జనాలు అధిక సంఖ్యలో తరలిరావడంతో భారీగా పోలీసులను మోహరించి బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## గాలి కుంటు నివారణకు..టీకాలు

**భీమిని, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బిట్టూరుపల్లి గ్రామం లో మండల పశు వైద్యాధికారి డా. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు సంక్రమించె గాలి కుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సుమారు 320 పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగింది. భీమిని మండలం పరిధిలో బర్లు, ఆవులు, ఎడ్లు కలిపి 9 వేలు ఉన్నాయని... గాలి కుంటు నివారణ టీకాలు కార్యక్రమం



నవంబర్ 14 వరకు జరుగుతుందని వారు తెలిపారు, ప్రతి ఒక్క రైతు తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు టీకాలు వేపియ్యాలని రైతులకు పశు వైద్య అధికారి ఈ సందర్భం గా తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. కిరణ్ కుమార్, మోను, గోపాలమిత్ర తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ లో సింగరేణి క్వార్టర్స్ కౌన్సిలింగ్

**శ్రీరాంపూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో క్వార్టర్స్ కౌన్సిలింగ్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో 04 మంది అధికారులు వారి యొక్క సీనియారిటీ ప్రకారం క్వార్టర్ల ను ఎంచుకోవడం జరిగింది. క్వార్టర్ కౌన్సిలింగ్ కమిటీ చైర్మన్ ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, క్వార్టర్ కౌన్సిలింగ్ కమిటీ సభ్యులు డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఫైనాన్స్ అధికారి పద్మ, సీనియర్ పిఓ సురేందర్, సినియర్ అసిస్టెంట్ ఎల్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

